# రక్షణను గూర్చిన బైబిలు సిద్ధాంతం

- మోసస్ సి. ఆన్వుబికొ

**గ్రేస్ ఇవాంజిలికల్ మినిస్ట్రీస్, ఇన్ కార్పొరేషన్**

నాష్‌విల్లి, టెన్నెసీ, యు.ఎస్.ఎ.

*Copies 1000*

*P.O. Box 17246*
*Nashville, Tennessee 37217*
*www.GraceEvangelisticMinistries.org*

*©2000, 2001, 2003, 2006, 2007, Revised 2008 by Moses C. Onwubiko. All rights reserved.*

*No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopying, recording, or any information storage and retrieval system, without permission in writing from the publisher.*

*Scripture (unless otherwise noted) is taken from the New American Standard Bible, © 1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, by the Lockman Foundation. Used by permission.*

*Those noted NIV taken from the Holy Bible, New International Version®. Copyright © 1973, 1978, 1984 International Bible Society. Used by permission of Zondervan. All rights reserved.*

*Words and phrases in brackets are author's amplifications and not part of the original text.*

*Printed in INDIA*
*at Progressive Faith Ministries*
*Vijayawada*

ఇందులో
అందరూ ఆహ్వానితులే
విశ్వాసికి
కృతజ్ఞతలు
ముందు మాట.
అధ్యాయం 1 :
రక్షణ - నిశిత పరిశీలన
పరిచయం
నిర్వచనం
అధ్యాయం 2 :
రక్షణలో తండ్రియైన దేవుని పాత్ర.
తండ్రియైన దేవుడు ప్రణాళికా రచయిత.
అధ్యాయం 3 :
రక్షణలో దేవుడైన కుమారుని పాత్ర.
యేసు క్రీస్తు : సాటిలేని యోగ్యుడు (సాటిలేని విధంగా యోగ్యుడైనాడు).
యేసు క్రీస్తు : దేవ - మానవుడు.
యేసు క్రీస్తు : దేవునికి - మానవునికి మధ్య నున్న అడ్డును తొలగించాడు.
అధ్యాయం 4 :
రక్షణలో పరిశుద్ధాత్మ దేవుని పాత్ర.
పరిశుద్ధాత్మ రక్షణ ప్రణాళికను బయల్పరచుట (ముద్ర వేయుట).
పరిశుద్ధాత్మ దేవుడు విశ్వాసిని స్థిర పరచుట.
అధ్యాయం 5 :
రక్షణ : దేవుని కృపాకార్యం.
కృపను గూర్చిన పరిచయం.
ఏదెను వనంలో కృప.
కృపను పట్టించుకొనక దేవుని సంతోష పెట్టుటకు మానవుని ప్రయత్నాలు.

అధ్యాయం 6 :

అబద్ధమైన రక్షణ – సాతాను మార్గం.

అసత్యమైన రక్షణ సందేశాలు.

అధ్యాయం 7 :

నిజమైన రక్షణ – దేవుని మార్గం.

రక్షణలో కృప.

రక్షణలో విశ్వాసం.

రక్షణను ఎలా పొందాలి – దేవుని మార్గం.

అధ్యాయం 8 :

మార్పు, పునరుజ్జీవం.

మార్పు :క్రీస్తులో విశ్వాసం ద్వారా దేవుని వైపు తిరుగుట.

పునరుజ్జీవం : క్రీస్తులో నూతన జననం.

అధ్యాయం 9 :

నీతి మంతునిగా తీర్చబరుట.

నిబంధనా మందసం, పాత నిబంధనలోని నీతిమంతునిగా తీర్చబరుట.

యేసు క్రీస్తు ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట.

అధ్యాయం 10 :

శుద్ధీకరించ బడుట.

శుద్ధీకరించబడు స్థానం (స్థితి).

అనుభవ పూర్వకమైన శుద్ధీకరణ.

చివరి శుద్ధీకరణ.

అధ్యాయం 11 :

దత్తత.

చారిత్రక సందర్భం, లేఖనాల మూల భాషల సందర్భం.

ఆత్మ సంబంధమైన దత్తత – మొదటి దశ ఆత్మ సంబంధమైన దత్తత – రెండో దశ.

అధ్యాయం 12 :

విశ్వాసి రక్షణ సమయంలో దేవుడిచ్చే నలభై నరాలు.

# అందరూ ఆహ్వానితులే

**శుభవార్త : నీవు పరిపూర్ణమైన, శాశ్వతమైన ప్రేమను పొందుతున్నావు.**

మన ప్రభువైన యేసు క్రీస్తు పిలువలో వ్రేలాడుతున్నప్పుడు ఆయన మనస్సులో నీవున్నావు. ఎంత చెడ్డ పాపమైనా అప్పుడాయన మీద మోపలేదు. (1 పేతురు 2 : 24). తన ద్వారా నీవు సమృద్ధియైన జీవితాన్ని పొందే మార్గాన్ని ఏర్పరచడానికి దైవ మానవునిగా యేసు క్రీస్తు మరణించే వరకు సమస్త వేదనా బాధలను, అవమానాలను, సహించాడు. నీవెంత పాపాత్ముడవైనా, నీ జీవితంలో నీవెలా తప్పిపోయినా, దేవుని కుమారుడైన యేసు క్రీస్తును నీ స్వంత రక్షకునిగా అంగీకరిస్తున్నానని దేవునితో నీవు చెప్పిన క్షణంలోనే నిష్కళంకషంగా నూతన జీవితాన్ని ప్రారంభించ వచ్చు. ప్రభువైన యేసు క్రీస్తును నీవు పూర్తిగా నమ్మినప్పుడు నీవు శాశ్వతంగా దేవుని బిడ్డవవుతావు. ఈ విషయంలో బైబిలు యిలా వివరిస్తోంది.

> *"యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామ మందు జీవము పొందునట్లును ఇవి రాయబడెను"*
> *– యోహాను 20:31.*

> *"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను". – యోహాను 3:16*

> *"అందుకు వాడు – ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ యింటి వాడుకు రక్షణ పొందురని చెప్పెను".*
> *– అపో 16:31.*

నీవు తిరిగిన జన్మించక పోతే ఈ పుస్తకం వలన నీ కెలాంటి వుపయోగం వుండదు. నీవు యిప్పుడే తిరిగి జన్మించాలి.

నీవు ఇప్పుడే యేసు క్రీస్తును రక్షకునిగా నమ్మితే ఈ పుస్తకాన్ని చదువు. దీనిలోని సమాచారం నీకు అర్థమయ్యేట్టు, నీ జీవితానికి అన్వయించే విధంగా పరిశుద్ధాత్మ నీకు సహాయం చేస్తాడు.

## ప్రభువైన యేసు క్రీస్తులో విశ్వాసి అయిన వ్యక్తికి

ఈ పుస్తకంలో నుండి నీవేమైనా నేర్చుకోవాలంటే నీవు పరిశుద్ధాత్మ అధికారాన్ని పొందాలి. నీ జీవితంలో ఏదైనా ఒప్పుకొనని పాపం వుంటే పరిశుద్ధాత్మ నీ ఆత్మను అదుపు చేయదు. కనుక నీవీ క్రింది వచనాన్ని అన్వయించుకో :

> *"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును". (యోహాను 1:9)*

# కృతజ్ఞతలు

నాకు అత్యంత ప్రియులైన వీరికి నా మనఃపూర్వకమైన కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను - శ్రీ. ఫిలిప్ బేయల్, శ్రీమతి. డెబ్బి ఏ. హోగర్, డాక్టర్. శ్రీమతి. టామ్ శాల్ట్ కాట్, డాక్టర్ లాండన్ ఆన్ ఎ బూకె, శ్రీ స్టీవ్ రాయ్, శ్రీ డెన్ని వార్నర్, శ్రీమతి. జూలీ సి. వాటర్సన్, శ్రీ గేనే యాన్సి, వీరు గ్రేస్ ఇవాంజిలిస్టిక్ మినిస్ట్రీస్ బోర్డు సభ్యులుగా మన ప్రభువైన యేసు క్రీస్తుకు సేవ చేశారు. మన ప్రభువు పనికి వారు సమర్పణ, అనుబంధం వర్ణించదలవి కానివి.

ఇంకా, దేవుని సేవలో పాలి భాగస్థులైన సహచరులు, సంఘాలు, వ్యక్తులకు నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు. మీరిచ్చిన, ఆర్థికంగా చేసిన సహాయ సహకారాలు సర్వ శక్తి మంతుడైన మన దేవుని మహిమకు తగిన ఫలితాన్నిస్తోంది.

నా కృతజ్ఞత, నా జయోత్సాహం నా మంచి స్నేహితుడు, రాజుల రాజు, ప్రభువుల ప్రభువు, ఉదయ తేజో నక్షత్రం - నా నిత్య ప్రభువు, రక్షకుడైన యేసు క్రీస్తుకే కిరీటంగా వుంటుంది. రెండు వేల సంవత్సరాల క్రితం ఆయన సిలువ మీద చేసిన సార్ధకమైన త్యాగ ఫలితమే ఈ పుస్తకం ద్వారా దేవుని వాక్యాన్ని తెలియజేసే అవకాశం నాకిచ్చింది.

# ముందు మాట

క్రైస్తవ జీవితానికి రక్షణ సిద్ధాంతం ప్రాణాధారమైంది. దానికే ఈ పుస్తకాన్ని వినియోగిస్తున్నాం. ఈ క్రింది సాదృశ్యాన్ని ఆలోచించండి :

తన అంధ విద్యార్థులు నూతనానుభవం పొందాలన్న వుద్దేశంతో వారిని స్థానికంగా వున్న జంతు ప్రదర్శనశాలకు తీసుకొని వెళ్ళింది. దీని ద్వారా వారు జీవితానికి సంబంధించిన ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్చుకోవాలని ఆమె వుద్దేశం. వారు జంతు ప్రదర్శనశాల బోనులపై అంధులు చదివే లిపిలో రాసిన దాన్నిబట్టి చాలా జంతువుల పేర్లు చెప్పగలిగారు.

అక్కడ నుండి ఆమె వారిని సాధువులుగా తిరిగే ఏనుగులుండే ప్రాంతానికి తీసుకొని వెళ్ళింది. వాటిని తాకి వాటిని గురించి వారేమనుకొంటున్నారో వివరించి చెప్పమని వారికి చెప్పింది. ఒక విద్యార్థి ఏనుగు తొండాన్ని తాకి చూసి ఇది పాములా పొడవుగా వుందని చెప్పాడు. మరొక విద్యార్థి దాని కాళ్ళను తాకి చూసి అది పెద్ద గుండ్రంగా వున్నదని చెప్పాడు. వేరొకరు దాని దంతాన్ని పట్టుకొని చూసి అది పదునుగా వున్న కొమ్ములా వుందని చెప్పాడు.

తర్వాత ఆ వుపాధ్యాయిని వారందరిని ఒక చోటకు చేర్చింది. అక్కడ వారు అదే జంతువో వాదించుకొంటున్నారు. ఒక విద్యార్థి ఆ జంతువు పాము అని చెప్పాడు. మరొకరు అది జిరాఫీ అని చెప్పాడు. మరొకరు అది రినో సెరాస్ అన్నాడు. కానీ అదే జంతువో దాని పేరు టీచర్ చెప్పినప్పుడు వారంతా ఆశ్చర్య పోయారు. తర్వాత, వారు తమకొచ్చిన అవకాశాన్ని వుపయోగించుకో లేదని, ఆ జంతువును గూర్చి ఒక నిర్ణయానికి లేక అందు సమయాన్ని తీసుకొని ఆ జంతువును పూర్తిగా పరిశీలించ లేదని, చివరి నిర్ణయానికి రాక ముందు వారంతా కలిసి పనిచేయలేదని వారితో అన్నది. ఆమె చెప్పిన తర్వాత వారెంతో విలువైన పాఠాన్ని నేర్చుకొన్నారు.

ఇలాంటి సంఘటనలే మన సంఘాల్లో యిప్పుడు జరుగుతున్నాయి. దేవుని వాక్య సంపూర్ణ స్వరూపాన్ని తెలుసుకోడానికి విశ్వాసులు సమయాన్ని వెచ్చించి దేవుని వాక్యాన్ని శ్రద్ధగా, ఆలోచనా పూర్వకంగా చదవడం లేదు. కలిసి ఎంతో తెలుసుకోడానికి బదులు వారు చీలిపోయే విధంగా తమ అభిప్రాయాలు చెబుతున్నారు.

రక్షణ సిద్ధాంతం లోని వివిధ దృక్పథాలు అన్నీ కలిసి దేవుని ప్రణాళికలోని చిత్రాన్ని తెలియజేయడానికి ఎలా సమ కూడదాయో క్రింది అధ్యాయాల్లో తెలుసు కొంటారు. మిమ్ములను మీరు క్రమ శిక్షణలో పెట్టుకొని ఈ అంశాలను అధ్యయనం చేయడానికి సమయాన్ని వెచ్చిస్తే విశ్వాసిని గూర్చి, అతని రక్షణను గూర్చి, రక్షణానంతరం అతని జీవితాన్ని గూర్చిన దేవుని ప్రణాళికేమిటో తెలుసుకో గలుగుతారు.

# రక్షణ-నిశిత పరిశీలన

## పరిచయం :

నేటి రోజుల్లో చాలా మంది విశ్వాసులు సరైన బైబిలు బోధ అనేది లేక బానిసత్వంలో వున్నారు. ఈ సమస్యను దేవుడిలా వివరించాడు.

*"నా జనులు (విశ్వాసులు) జ్ఞానము లేని వారై (సత్యమంటే ఏమిటో తెలియక) నశించుచున్నారు. (భయంతో జీవించే వారు, ఫలితాన్ని పొందలేని వారు)" - హోషేయ 4:6.*

దేవుని సత్యమంటే ఏమిటో తెలియక చాలా మంది విశ్వాసులు బానిసత్వంలో వున్నారు. రక్షణ లేక అనేక మంది అవిశ్వాసులుగా వున్నారు. తనకే ఖచ్చితంగా తెలియని దానిని ఇక విశ్వాసి ఎలా తెలియజేయగలడు? యేసు క్రీస్తు సువార్త సందేశం తన మనసులోనే అస్పష్టంగా వుంటే యిక అతడు అవిశ్వాసికేం చెప్పగలడు? చాలా మంది "నిజంగా రక్షణ పొందని" వారు, లేక "తమ రక్షణనే కోల్పోతున్నా" మన్న భయంతో సువార్తను చెప్పడానికి కదల్లేకుండా వున్నారు. దాని ఫలితంగా మీ మాటలతో గాని, మీ జీవితంతో గాని నమ్మలేకున్న ప్రపంచానికి సువార్తను చెప్పడం అసంభవం. మీకే కచ్చితంగా తెలియని దాన్ని మీరెలా ఇతరులకు తెలియజేయగలరు? అవిశ్వాసిని ఆకర్షించలేని మీ జీవితం, ఇక సమాధానం గల జీవితంగా ఎలా వుండగలదు? మీరు నమ్మకంగా, సమాధానంగా క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి, ఈ గ్రంథ పఠన మీకు అవగాహన కలిగిస్తుంది.

*"మీరు నా వాక్య ముందు నిలిచిన వారైతే సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును" - యోహాను : 31-32.*

రక్షణకు మూలమైన "సొటేరియన్-Soterion" అన్న గ్రీకు పదాన్ని పరీక్షించి రక్షణకు నిర్వచనం చెప్పుకోవడం మొదలు పెడదాం. దీనికి హెబ్రూ భాషలో సమాన పదం "యేషుయహ్-Yeshuah".

అసలులో ఇది వేదాంతపరమైన పదం కాదని బైబిలు పండితులు అంగీకరించారు. కీని యిది అన్ని విధాలైన చెడు నుండి, అది శారీరకమైనది గాని, ఆత్మపరమైన చెడు గాని దాని నుండి "విడుదలను" తెలియజేస్తుంది. దేవుడు "రక్షకుడు" అని పాత నిబంధన గుర్తించింది. (యేషయా 43:3, యిర్మీయా 14:8). కొత్త నిబంధనలో "రక్షకుడు" అన్న పదాన్ని యేసు క్రీస్తుగా గుర్తించింది. 'రక్షణ" అన్న పదం మెస్సీయకు సంబంధించినదన్న భావంగా మెస్సియా శకంగా అభివృద్ధి పరచినప్పుడు (యేసు క్రీస్తు యూదులను విమోచకుడని ప్రవచించారు). అది సాంకేతికమైనది, వేదాంత పరమైన పదం అని బైబిలు పండితులు అంగీకరించారు. లోతుగా వెళ్ళకుండా మన మీ "రక్షణ" అన్న పదానికి నిర్వచనం చెప్పగలమేమో చూద్దాం. రక్షణ అంటే కార్య రూపంలో వున్న దేవుని ప్రేమ. రక్షణను గూర్చిన ఈ క్రింది నిర్వచనాన్ని ఈ పుస్తకంలో పెంపొందించబోతున్నాం.

పాపాత్ములై నిస్సహాయులుగా వున్న మానవ జాతికి యేసు క్రీస్తు ద్వారా దేవుడు తన కృపలో తన నీతిని, న్యాయాన్ని ప్రేమను ప్రత్యక్ష పరచడమే రక్షణ.

ఒక వ్యక్తి మీకేదైనా వాగ్దానం చేస్తే, ముందు వాగ్దానం కంటే ఆ వ్యక్తి గుణమెలాంటిదని మీరు ఆలోచిస్తారు. ఒక భవనం పునాది గట్టిగా లేకపోతే ఆ భవనం గట్టిగా వుండదు. అలాగే వాగ్దానం చేసిన వ్యక్తిని బట్టి ఆ వాగ్దానమెంత బలమైందో తెలుస్తోంది. మానవ వాగ్దానానికి స్థిరమైన పూచికత్తు వుండదు. కాని దేవుని మాట పరలోకంలో స్థిరంగా నిలుస్తుంది. కీర్తన కారుడన్నాడు.

> "యెహోవా, నీ వాక్యము ఆకాశ మందు నిత్యము నిలకడగా వున్నది". – *కీర్తన 119:89.*

దేవుడు దేనిని వాగ్దానం చేసినా ఆయనకెప్పుడు దానిని నెరవేరుస్తాడని ఆ వచనం భావం. (రోమా 11:29, 2 తిమోతి 2:13). కాగా, యేసు క్రీస్తును నమ్మిన వారితో రక్షణను గూర్చి దేవుడు చేసిన వాగ్దాన సారాంశాన్ని పరిశీలించి చూద్దాం (హెబ్రి 7:25). ఆయన వాగ్దాన సారాంశంలో ఈ క్రింది 10 గుణ లక్షణాలున్నాయి.

**దేవుడు సర్వాధికారి :** దేవుడు సర్వోత్కృష్టమైన, చివరి వుద్దేశం ఆయనదే. ఆయన చెప్పిందే చివరి మాట. ఈ లోకంలోని ప్రజలు, జగత్తులోని పడిపోయిన,

ఎన్నుకొన్న దేవదూతలు దేవుని చిత్తాన్ని మార్చుకొనేట్టు చేయలేరు. (కీర్తన 103:119).

**దేవుడు నీతిమంతుడు :** దేవుడు పరిపూర్ణుడు, ఆయనెన్నటికీ పాపం చేయడు. ఎన్నటికీ రాజీపడడు. ఇదే ఆయన పరిపూర్ణ నీతి. (2 తిమోతి 2:13, ప్రక 3:7, 1సమూ 2:2, లేవీ 19:2 బి).

**దేవుడు న్యాయవంతుడు :** దేవుడు న్యాయవంతుడు. వాస్తవానికి ఆయన అన్యాయంగా వుండడం ఆయనకు అసాధ్యం. (ద్వితీ 32:4, యోబు 37:23).

**దేవుడి ప్రేమ :** "....దేవుడు ప్రేమా స్వరూపి. (1 యోహాను 4:8). దేవుడు మారని వాడు, నిత్యుడు, ఆయన ప్రేమ కూడా అంటే, ఆయన ప్రేమ మార్పు లేనిది. సహనం గలది. (యిర్మీయా 31:3). మరో మాటల్లో చెప్పుకొంటే ఆయన ప్రేమ పెండ్యులం లాగా జీవిత పరిస్థితులకు వెనుకా ముందుకు వూగిసలాడదు.

**దేవుడే నిత్య జీవం :** దేవుని ఆది అంతం లేని వాడు. (ద్వితీ 32:40, నిర్గ 3:14, కీర్తన 90:2).

**దేవుడు సర్వ శక్తిమంతుడు :** సాతాను శక్తిమంతుడు. కానీ దేవుడు సర్వ శక్తిమంతుడు. (కీర్తన 147:5 చూడండి). దేవుడు సర్వ శక్తిమంతుడే గాక ఆయన రక్షించ శక్తి సామర్థ్యం గలవాడు. (నెహెమ్యా 1:10, హెబ్రి 7:25). క్రీస్తును నమ్మిన వారిని ఆ నమ్మకంలో వుంచే శక్తి గలవాడు. (1 పేతురు 1:5). ఆయన ప్రేమి నుండి ఏదీ వారిని వేరు చేయలేదు. (రోమా 8:33–38), లేక ఆయన చేతుల్లో నుండి లాగుకొన లేరు. (యోహాను 10:28).

**దేవుడు సర్వజ్ఞుడు :** తెలిసికోగలిగినదంతా దేవునికి తెలుసు. (1 సమూ 2:3, యోబు 37:16). ప్రతి వ్యక్తిని గురించి వారు పుట్టక ముందు నుండే ఆయనకు తెలుసు. (కీర్తన 139:15, 16).

**దేవుడు సర్వంతరయామి :** దేవుడు అన్ని చోట్ల వున్నాడు. (యిర్మీయా 23:24). అయన సన్నిధి నుండి ఎవరూ దాక్కో లేరు.

**దేవుడు మార్పు చెందనివాడు :** దేవుడు పూర్ణ అనుగుణమైన వాడు, పరిపూర్ణ స్థిరత్వం గల వాడు. (యెషయా 40:28). ఆయన మారని వాడు (మలాకి 3:6,

హెబ్రి 1:12, కీర్తన 102:26). అంటే దేవుడు తన వాగ్దానాలకు బద్ధుడు. (రోమా 11:29). విశ్వాసులకు నిత్య జీవన వరమిచ్చే వాగ్దాన విషయంలో కూడా (ఎఫెసి 2:8, 9, తీతు 3:5 ఎ).

**దేవుడు సత్యవాది :**ఆయనే సర్వ సత్యం. ఆయన అబద్ధ మాడలేడు, ఆడడు. ఆయన నమ్మదగిన వాడు. తన వాగ్దానాలను నెరవేర్చే వాడు. (సంఖ్యా 23:19, ద్వితీ 32:4, కీర్తన 3:4).

ఈ గుణ లక్షణాలన్నీ దేవుని గూర్చిన సారాంశం. అవి దేవుని నీతిని తెలియజేస్తున్నాయి. విశ్వాసిగా నీకు నిత్య జీవాన్ని అనుగ్రహించానని చెబితే ఆయన మారని వాడు గనుక ఆయన మాటను నమ్మవచ్చు.

## నిర్వచనం

దేవుని నీతి, ఆయన న్యాయం, ఆయన ప్రేమను పాపులమైన మనపై ఆయన చివరిగా ప్రత్యక్ష పరచిన కృపయే రక్షణ అని రక్షణకు మనం నిర్వచనం చెప్పుకొన్నాం. దీన్ని మరింత వివరంగా చూద్దాం.

- ఏదెను వనంలో ఇష్టపడే పాపం చేసిన ఆదాము సంతానమే మానవ జాతి. అట్టి పాపాత్ములైన మానవ జాతినంతటిని దేవుని నీతి శిక్షించింది. (రోమా 3:23, 5:12-19, 1 కొరింథి 15:22ఎ).
- శిక్షించబడిన మానవజాతి పట్ల షరతులు లేని దేవుని ప్రేమ ఆయన్ను జాలితో కదిలించి వేసింది. తన ఏకైక కుమారుని, అద్వితీయుడైన యేసు క్రీస్తును, లోకమంతటికీ బదులుగా ఒకే ఒక బలియాగంగా ఆయనను అర్పించాడు. (యోహాను 3:16). ఆదాము చేసిన ఆది పాపం నుండి అంత్య కాలం వరకు ప్రపంచ పాపాలన్నింటిని సమకూర్చి సిలువలో ఆయన కుమారుని మీద వాటిని కుమ్మరించాడు.
- తండ్రియైన దేవుడు తన న్యాయంతో ఆయన కుమారుడైన యేసు క్రీస్తును తీర్పు తీర్చాడు. దాని ఫలితంగా ఆయన కృపలో పాపాత్ములందరికీ రక్షణావకాశాన్ని అనుగ్రహించాడు.

తన నీతి, న్యాయం, ప్రేమలనే దేవుని గుణాల సారాంశం సిలువలో ప్రదర్శించడాన్ని యిప్పుడు మీరు చూశారు. కృప ఎక్కడ నుండి వచ్చింది అని మీరు ప్రశ్నించవచ్చు. దేనికీ తగని పాపాత్ములు నిత్య జీవమనే దేవుని వరాన్ని పొందడమే ఆయన కృప. "....కృప చేత మీరు రక్షింపబడి యున్నారు". (ఎఫెసి 2:5బి).

దేవుని కృపను గూర్చి పరిశీలించి చూద్దాం. మొదటిగా, దేవుని నమ్మని వారు ఆధ్యాత్మికంగా చచ్చినవారని బైబిలు స్పష్టంగా వివరిస్తుంది. (ఎఫెసి 2: 1-5) (మనం అర్థం చేసుకొనగలిగిన విధంగా దైవ విధానాన్ని పరిశుద్ధుడు మనకు తెలియజేస్తాడని మనం మరచిపోకూడదు. సగటు మనిషి కూడా మరణమనేదాన్ని అర్థం చేసుకోగలడు. కనుక అవిశ్వాసులుగా మన స్థితిని తెలియజేయడానికి దేవుడీ భావాన్ని వుపయోగించాడు).

చనిపోయిన వ్యక్తి ఏం చేయగలడు? అన్న ప్రశ్నను గూర్చి ఆలోచించండి. ఒక కాగితం, కలం తీసుకొని చనిపోయిన వ్యక్తి ఏమేం చేయగలడో వాటి జాబితాను రాయండి. ఇదేం పిచ్చి ప్రశ్న అని మీరనవచ్చు. నిజమే. అది పిచ్చి ప్రశ్నగానే కనిపించవచ్చు. కానీ నీవు ఆధ్యాత్మికంగా చనిపోయిన వ్యక్తివైనప్పుడు దేవుడు నీకనుగ్రహించిన కృపను నీవు అర్థం చేసుకునేట్టు సహాయం చేయడానికి అదొక గొప్ప మార్గం. భౌతికంగా (శారీరకంగా) చనిపోయిన వ్యక్తి ఏమీ చేయలేనట్టే ఆధ్యాత్మికంగా చనిపోయిన వ్యక్తి కూడా ఏమీ చేయలేడు.

ఆధ్యాత్మికంగా చనిపోయిన వ్యక్తి ఆధ్యాత్మిక విలువలు గల దేన్నీ అభినందించలేడు. అతనిలోని పాపాన్ని, నేరాన్ని, లేక తన తక్షణావసరతను చూడలేడు. ఆధ్యాత్మికంగా చనిపోయిన వ్యక్తి తన రక్షణకు తానుగా ఏదైనా చేయగల స్థితిలో వుండడు. తండ్రియైన దేవుడు తన రక్షణకు తనకు బదులుగా సిలువలో యేసుక్రీస్తు మరణం ద్వారా తండ్రియైన దేవుడు రక్షణ ఏర్పాటు చేసిన విలువైన ఏర్పాటును అర్థం చేసుకోలేడు. అలాగే యేసు కూడా తన తండ్రి ప్రణాళికను అంగీకరించడంలో విలువైన నిర్ణయం చేశాడు.

> *"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" .... రోమా 5:8*

సకల మానవుల పాపాలన్నీ తన కుమారుని భుజాల మీద పెట్టడం ద్వారా దేవుడు తన ప్రేమను కార్యరూపంలో చూపించాడు. (2 కొరింథి 5:21, 1 పేతురు 2:24). సువార్తను నీకు ప్రత్యక్షపరచినప్పుడు (ఆధ్యాత్మికముగా చనిపోయిన వ్యక్తిగా) నీవు దానిని అర్థం చేసుకోలేదు (1వ కొరింథి 2:14), కనుక యేసుక్రీస్తు సిలువలో నీ కొరకేం చేశాడో నీవు అర్థం చేసుకొనేందుకు పరిశుద్ధాత్మ దయతో మీ సహాయానికి వచ్చాడు (యోహాను 16:8). "క్రీస్తులో విశ్వాసం ద్వారానే" నీవు సువార్త సందేశానికి జవాబు చెప్పినప్పుడు నీ జవాబు శాశ్వతంగా నీకు నిత్య రక్షణను అనుగ్రహించింది. అదే సమయంలో దేవుడు నిన్ను ఆధ్యాత్మిక మరణంలో నుండి నిత్య జీవంలోనికి శాశ్వతంగా మార్చివేశాడు (యోహాను 5:21, రోమా 6:13).

మనం ఈ క్రింది దేవుని గుణ లక్షణాల సారాంశాన్ని పరిశీలించి చూశాం. సర్వాధికారాన్ని, నీతిని, న్యాయాన్ని, ప్రేమను, నిత్య జీవాన్ని, సర్వ శక్తిని, సర్వజ్ఞతను, సర్వంతర్యామిని, మార్పు చెందనివాడు, సత్యవాది, సర్వశక్తి గల దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చే నీతిగలవాడనీ చూశాం.

*"వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు" – హెబ్రి 10:23*

*"దేవుడు తన కృపావరముల విషయములో పశ్చాత్తాపపడడు"*
*– రోమా 11:29*

# రక్షణలో తండ్రియైన దేవుని పాత్ర

చాలా సంవత్సరముల క్రితమే మానవజాతి చరిత్రను భవిష్యత్‌కు దేవుడు తన సర్వజ్ఞతతో చూశాడు (1సమూ 2:3, యోబు 37:16) ఆదాము హవ్వలు అవిధేయతతో మొదటిగా పాపం చేస్తారనీ ఆయనకు తెలుసు. సర్పానికి (సాతానుకు) మొదటి స్త్రీ అయిన హవ్వకు మధ్య జరగబోయే సంభాషణా, ఆమె ఎలా మోసపోయిందో ముందుగానే తెలుసు (1 తిమోతి 2:14బి) (ఆది 3:1-6). ఆదాము తాను తినకూడదన్న ఆజ్ఞకు ఇష్టపూర్తిగా అవిధేయుడవుతాడని దేవునికి తెలుసు (ఆది 2:15-17, 1 తిమోతి 2:14 ఎ). ఈ ఆజ్ఞాతి క్రమం మానవునికి ఆధ్యాత్మిక మరణ ంగా, దేవుని నుండి శాశ్వతంగా వేరవుతాడన్న శిక్ష పొందుతాడని దేవునికి తెలుసు.

సర్వం ఎరిగిన దేవుడు ఇది అసాధ్యమైన సమస్య అని మానవ చరిత్ర ప్రారంభానికి ముందే ఎరిగి, తాను సృజించిన వారు ఆధ్యాత్మిక మరణం పొందకూడదిని, తన నుండి శాశ్వతంగా వేరు చేయబడ కూడదని, జరుగబోయే దానికి, అది జరుగక ముందే త్రిత్వంలో సంప్రదించి తన ప్రేమలో పరిష్కారాన్ని అనుగ్రహించాడు.

త్రిత్వపు కూడికకు శిరస్సయిన తండ్రియైన దేవుడు, సాటియైన కుమారుడు, పరిశుద్ధాత్మలో చేసిన ఆలోచన ప్రకారం, తన కృపగల ప్రణాళికలో ఆదాము, హవ్వలకు, మానవ జాతి అంతటికీ రక్షణావాకాశాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని వూహించండి.

## తండ్రియైన దేవుడే ప్రణాళికా రచయిత (కర్త)

**శిక్ష :** ఆదాము, హవ్వలను వారి భావి సంతానాన్ని శిక్షించాలన్న తండ్రి ప్రణాళికను త్రిత్వం అంగీకరించింది (ఆది 3:16-19, రోమా 3:23).

ఇలా ప్రకటించింది - "ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికీ సంప్రాప్తమాయెను" - రోమా 5:12.

**న్యాయ తీర్పు :** ఆదాము, హవ్వలను వారి భావి సంతతిని శిక్షకు పాత్రులను చేసిన తర్వాత మానవులందరినీ వుద్దేశించి "పాపమునకు వచ్చు జీతం

మరణం” అని ప్రకటించక మరో అవకాశం తండ్రియైన దేవునికి లేదు (రోమా 6:23). “మరణ మని” యిక్కడ చెప్పిన మాటకు ఆధ్యాత్మిక మరణ మన్నది ప్రాథమిక అర్థం. అంటే దేవుని నుండి పూర్తిగా వేర్పాటు అని మనం యిప్పటికే తెలుసుకొన్నాం.

**రక్షణ ఏర్పాటు :** తర్వాత తన నీతి న్యాయాన్ని విస్మరించని రక్షణ ప్రణాలికను దేవుడు రచించాడు (మొదటి అధ్యాయం చూడండి). ఆ ప్రణాళిక కృపల్లో ఒకటి (5వ అధ్యాయం చూడండి), ఆది 3:15, రోమా 5:19, 1 కొరింథీ 15:22). తండ్రి ప్రణాలికను సిద్ధం చేశాడు. ఆ ప్రణాళికను కుమారుడు నిర్వహించాడు. ఆ ప్రణాళికను పరిశుద్ధాత్మ మానవులకు తెలియజేశాడు.

**రక్షణను తిరస్కరించుట :** తన రక్షన ప్రణాళికను తిరస్కరించిన వారికి శాశ్వత అగ్నిగుండమే ప్రాప్తమని తండ్రియైన దేవుడు తీర్పును ప్రకటించాడు. (ప్రకటన 20:11-15, యోహాను 3:18, 36).

**ఈ కూడిక సారాంశాన్ని ఈ వచనం వివరిస్తోంది :**

> *“తాను (తండ్రియైన దేవుడు) ...... మనలను ముందుగా (సృష్టికి ముందే) తన కోసము నిర్ణయించుకొనెను. (లక్షలాది సం॥లకు ముందే”) ఎఫెసి 1:4.*

తగిన కాలంలో ఈ ప్రణాళిక ఎలా బయల్పడిందో చూద్దాం. ఆదాము, హవ్వలు ఏదెను వనంలోనే సృజించబడ్డారు. అక్కడే నివసిస్తున్నారు. ఆ తోటలో ఒక చెట్టు ఫలాలను తినకూడదని చెప్పాడు దేవుడు. అయినా వారిద్దరూ ఆయన ఆజ్ఞకు అవిధేయులైనారు. అయినా ఇది ఆయనకు ముందే తెలుసు గనుక దేవుడందుకు ఆశ్చర్య పోలేదు. కానీ అంతకు ముందే పరలోకంలో నిర్ణయించిన తీర్పును దేవుడు వారితో చెప్పాడు. ఆదాము, హవ్వలను సమానంగా శిక్షించినా, వారికి వేర్వేరుగా తీర్పు తీర్చాడు. అసలైన పాపాన్ని తీసుకొచ్చిన వాడు ఆదామే. ఎందుకో బైబిలు యిలా వివరిస్తోంది.

> *“ఆదాము మోస పరచ బడలేదు గాని, స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను”. - 1 తిమోతి 2:14.*

హవ్వ చేతి నుండి ఫలాలను తీసుకొన్నప్పుడు తానే అతిక్రమించేస్తున్నాడని ఆదాముకు తెలుసు. కనుక పాపాన్ని ప్రపంచానికి అందించిన వాడు ఆదాము అని దేవుడతన్ని శిక్షించాడు. దాన్ని వచనం యిలా వివరిస్తోంది,

*"ఒక మనుష్యుని (ఆదాము) అవిధేయత వలన అనేకులు (మానవజాతి అంతా) పాపులుగా చేయబడ్డారు" - రోమా 5:19*

కాగా, ఆదాము ద్వారా మానవజాతి అంతా శిక్షించబడ్డారు (రోమా 3:23). ఇది మన ప్రభువైన యేసక్రీస్తు కన్యకకు జన్మించి ఈ లోకంలోనికి వచ్చిన కారణాన్ని కొంత వివరిస్తోంది. అదే మన తర్వాతి అంశం.

# రక్షణలో కుమారుడైన దేవుని పాత్ర

**కుమారుడగు దేవుడైన యేసు క్రీస్తు యిలా వివరించాడు.**

"దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చి యున్నాను".
– హెబ్రి *10:7.*

కుమారుడైన దేవుని గూర్చిన తండ్రియైన దేవుని ప్రణాళిక ఏమిటి? ప్రపంచ పాపాల నిమిత్తం సిలువలో అతి తీవ్రమైన, వేదనా భరితమైన వూహించలేని శ్రమలను కుమారుడు భరించాలన్నది తండ్రియైన దేవుని తీర్పు. తండ్రి ప్రణాళికకు విధేయుడవడమంటే ఏమిటో కుమారునికి తెలుసు. తన నిత్య మహిమను ప్రక్కను పెట్టి సిలువలో ఈ లోక పాపాలకు మూర్తిమత్వంగా మర్తింపబడాలని ఆయనకు తెలుసు. ఆయన పెట్స్ మనే కోటలో తండ్రికి యిలా ప్రార్ధన చేశాడు.

*"నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు, నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను". – మత్తయి 26:39.*

*ఆయన దేవుని చిత్త ప్రకారం సిలువకు వెళ్ళాడు. ఆయన సిలువలో సర్వ లోక పాపాలను మోస్తున్నప్పుడు, యేసు "ఏలీ, ఏలీ, లాదూ సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము". – మత్తయి 27:46.*

**యేసు క్రీస్తు యిలా ఎందుకు శ్రమ పడ్డాడో మూడు రకాలుగా పరిశీలించి చూద్దాం.**

1. యేసు క్రీస్తులో వున్న సాటిలేని యోగ్యతలు.
2. యేసు క్రీస్తు దైవ-మానవుడు.
3. దేవునికి మానవునికి మధ్య నున్న అడ్డం కాని యేసు క్రీస్తు తొలిగించగలడు.

ఏదెను వనంలో ఆదాము సృష్టిని చూద్దాం. ఆదామును సృజించిన దేవుడు పరిపూర్ణుడు గనుక ఆదామూ పరిపూర్ణుడే. ఆదాముకు ఒక శరీరం వుంది. ప్రాణం వుంది, మానవ ఆత్మ వుంది. తన మానవ ఆత్మ ద్వారా అతనికి పరిశుద్ధుడైన

దేవునితో సహవాసం వుంది. దీన్ని గూర్చి పౌలు మనకొక సలహా యిస్తున్నాడు.

> *"మనము దేవుని పిల్లలమని ఆత్మ (పరిశుద్ధాత్మ) తానే మన ఆత్మలో (మనవ ఆత్మలో) కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు". – రోమా 8:16.*

మానవ ఆత్మ లేక ఒక వ్యక్తి తెలియజేయడానికి గాని, లేక దేవునితో సహవాసం కలిగి వుండడం గాని అసాధ్యం.

ఏదెను వనంలో ఆదాము పాపం చేసినప్పుడు అతని మానవ ఆత్మ చనిపోయింది. ఆ స్థితినే "ఆధ్యాత్మిక (ఆత్మ) మరణం" అని వివరించారు. దేవునికి మానవునికి మధ్య వున్న ఆటంకం యిదే. అది పాపం వలన వచ్చింది.

మానవుడు పాపం చేసినప్పుడు మానవుని అవిధేయతను గూర్చి తం రడియైన దేవుడు తన తీర్పును చెప్పాడు.

> *"పాపము వలన వచ్చు జీతం మరణము". –రోమా 6:23.*

ఈ వచనాన్ని క్రింది విధంగా విస్తరించి నివారించవచ్చు. పాపానికి వచ్చే జీతం (ఆదాము చేసిన ఆది పాపం), లేక ఫలితం ఆధ్యాత్మిక (ఆత్మ) మరణం – అనగా దేవుని నుండి పూర్తిగా వేరు చేయబడుట. రోమా 6:23 లో "పాపము" అన్న పదం ఏక వచనంలో వుంది. ఇక్కడ అపోస్తలుడైన పౌలు మన వ్యక్తిగతమైన పాపాలను గురించి గాక, మన వ్యక్తిగత పాపాలకు మూలమైన ఆదాము, హవ్వలు చేసిన ఆది పాపాన్ని గూర్చి వివరిస్తున్నాడు. ఆ పాపకు మానవ జాతి అంతటి మీదకి శిక్షను తెచ్చింది. ఆ మాటనే పౌలు యిలా చెప్పాడు :

> *"ఒక మనుష్యుని (ఆదాము) అవిధేయత వలన అనేకులు (మానవ జాతి అంతా) పాపులుగా చేయబడ్డారు". – రోమా 5:19.*

ఇంకా ఆయన "..... ఆదాము నందు అందరూ మృతి పొందుచున్నారు" అని అన్నాడు (1 కొరింథి 15:22). ఈ మాటతో పౌలు ఆతమ్మ మరణాన్ని గూర్చి వివరించాడు.

తర్వాతి ప్రశ్నలు :

- మానవ జాతికి (దీని నుండి తప్పించుకొనే) ఆశ (నిరీక్షణ) ఏమైనా వుందా?

- దేవుని నుండి శాశ్వతంగా వేరైన స్థితి నుండి వారినెవరు రక్షిస్తారు ?
- పాపపు రుణాన్ని తిర్చి దేవుని సంతృప్తి పరచగల యోగ్యత గల వారెవరైనా వున్నారా?

## యేసు క్రీస్తు : సాటిలేని యోగ్యుడు.

**ఈ రుణాన్ని తీర్చగల వ్యక్తికి (మానవునికి) నాలుగు లక్షణాలుండాలి :**

1. అతడు మానవుడై వుండాలి. మానవుని అవిధేయతకు మరో మానవుడే మూల్యాన్ని చెల్లించగలడు. ఉదా : దేవదూతలు, మానవులకు నిజమైన ప్రత్యామ్నాయం (బదులు) కారు గనుక వారు మానవుని రుణాన్ని తీర్చలేరు.
2. ఆ మానవుడు పాపం లేని పరిపూర్ణుడై వుండాలి.
3. అతడు ఏదెను వనంలో హవ్వ ఎదుర్కొన సాతాను శోధనకు ఎదుర్కొనాలి.
4. ఆ వ్యక్తిని దేవుడు తీర్పు తీర్చే వరకు అతడు నిష్కళంకుడై వుండాలి.

మానవుల్లో ఎవరైనా ఈ షరతులను తీర్చగలరా ? పర లోకంలో గతంలోనే దేవుడు దీనిని చూశాడు. ఆయన ముగింపు.

*"..... నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు. గ్రహించు వాడెవడును లేడు. దేవుని వెదకు వాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి ఏకముగా పనికి మాలిన వారైరి. మేలు చేయు వాడు లేడు. ఒక్కడైనను లేడు". - రోమా 3:10-12.*

ఈ నిర్ణయం త్రిత్వంలో రెండవ వాడైన యేసు క్రీస్తును ఈ ప్రణాళికలో భాగంగా వుండమని పిలవాల్సి వచ్చింది.

**మానవ జాతి రుణాన్ని తీర్చడానికి యేసు క్రీస్తు ఆ నాలుగు యోగ్యతలను ఎలా నెర వేర్చాడో చూద్దాం :**

1. ఆయన కన్య గర్భాన మానవునిగా జన్మించాడు. - (మత్తయి 1:23, 25).
2. ఆయన పాప స్వభావం లేకుండా జన్మించాడు. ఈ పాప స్వభావాన్ని

కలిగించిన వాడు ఆదామని యింతకు ముందు చర్చించుకొన్నాం. కనుక క్రీస్తు మానవత్వం పరిపూర్ణమైనదిగా వుండడానికి యోసేపు మరియలకు ప్రధానం మాత్రమే జరిగింది. కనుక ఆతడామెకు భర్త అయినాడు. గాని యేసు జనన విధానంలో యేసేపుకు ఎలాంటి పాలు లేదు. అలా యేసు పాప స్వభావం లేకుండా మానవ జన్మ ఎత్తడానికి కన్య యైన మరియ మార్గదర్శకమైంది.

3. హవ్వలాగే ఆయనా సాతానుచే శోధన పొందాడు. (మత్తయి 4:1-10). ఆయన అరణ్య ప్రాంతంలో నలభై దివారాత్రులు వుపవాసమున్న తర్వాత మూడు సార్లు సాతాను శోధనను ఎదుర్కొన్నాడు. అయినా ఆయన పాపం చేయలేదు.

4. ఆయన వ్యక్తిగత పాపం లేని వానిగా వున్నాడు. సిలువ మీద ఆయన మన పాపాలను, అనగా ఈ లోక పాపాల నన్నింటినీ భరించి, తన ఆత్మ మరణం ద్వారా వాటికి అపరాధ పరిహార మూల్యాన్ని చెల్లించాడు (2 కొరింథి 5:21).

**ఈ అంశాన్ని కొనసాగిస్తూ ఈ నాలుగు యోగ్యతలు ఎందుకు అవసరమో చూద్దాం.**

**తర్వాతి ప్రశ్న :** తాను చేయని పాపాలకు, నిష్కళంకబడైన యేసు క్రీస్తు ఎందుకు మూల్యాన్ని చెల్లించాడు ? దీన్ని పౌలు యిలా వివరించాడు :

> *"ఎందుకనగా, మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను". – (2 కొరింథి 5:21).*

**పేతురు కూడా యిలా వివరించాడు :**

> *"..... ఆయన తానే (యేసు క్రీస్తు) తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను". (1 పేతురు 2:24).*

## యేసు క్రీస్తు : దైవం-మానవుడు.

దేవుని కుమారుడు తన తండ్రి ప్రణాళికను నెరవేర్చాలన్న వుద్దేశంతో ఈ లోనికి వచ్చాడు. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు మానవునిగా, మానవ జాతి ప్రతి పాపాత్మ తీర్పు తీర్చడానికి ఆయన సిలువకు వెళ్ళాలి. మానవుని రుణాన్ని ఆయన చెల్లించాలి. వేదాంత పరంగా క్రీస్తు మానవునిగా ఆయన పేరు యేసు. క్రీస్తు అన్నది ఆయన బిరుదు (గ్రీకులో - క్రిస్టాస్, .......) అంటే రక్షకుడు, లేక మెస్సీయ అని ఆయన దైవత్వాన్ని వివరించే పదం. యేసు క్రీస్తు దేవుడు అని బైబిలు స్పష్టం చేస్తోంది.

> *"ఆది యందు (పర లోకంలో) వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద వుండెను. వాక్యము దేవుడై వుండెను". - యోహాను 1:1.*
>
> *"ఆయన (యేసు క్రీస్తు) దేవుని స్వరూపము కలిగిన వాడై వుండెను" అని పౌలు ప్రకటించాడు. (ఫిలిప్పీ 2:6).*

**యోమాను యిలా వివరించాడు :**

> *"ఆ వాక్యము శరీర ధారియై, కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి". - యోహాను 1:14.*

యేసు క్రీస్తుకు (కుమారుడైన దేవునికి) నిజమైన మానవునిగా రావలసిన అవసరం ఏమిటి ?

1. పాపాత్ముడైన మానవునికి, పవిత్రుడైన దేవునికి - అనగా తండ్రియైన దేవునికి మధ్య యేసు క్రీస్తు నిష్పక్షపాతమైన మధ్యవర్తిగా వుండాలి గనుక యేసు క్రీస్తు నిజమైన మానవునిగా రావలసిన అవసరత కలిగింది.

> *''ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమునదియునై యున్నది". "ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. "దేవుడొక్కడే, దేవునికిని*

*నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసు నరుడు".*
*- 1 తిమోతి 2:3-5.*

సామాన్యంగా మధ్యవర్తియైన వ్యక్తి, రెండు వర్గాల వారికి సమానుడై వుండాలి. యేసు క్రీస్తులో నిజమైన మానవుడు, నిజమైన దేవుడు, దేవుని కుమారుడు ఒకే వ్యక్తి అయినాడు. అలా ఆయన ఈ యోగ్యత కలిగి వున్నాడు.

2. దేవునికి మానవుల రుణాన్ని తీర్చడానికి అతడు మానవునికి సమానమైన ప్రత్యామ్నాయమై వుండాలి కనుక యేసు క్రీస్తు నిజమైన మానవునిగా రావలసిన అవసరత వుంది. దేవుడు చనిపోడు గనుక ఆయన సిలువ మీద చనిపోలేడు. మానవుడైతేనే చనిపోగలడు. ఆయన దైవ-మానవునిగా ఆయన ఆత్మపరంగా-శారీరకంగా చనిపోవాలి. ఈ అంశాన్ని పౌలు స్పష్టం చేశాడు :

> *"మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తనను తాను తగ్గించుకొనెను". - ఫిలిప్పీ 2:8.*

3. ఇప్పుడు మనం అనుభవిస్తున్న శ్రమ, విధ, గుండె నొప్పులను ఆయన అనుభవించాలి గనుక యేసు క్రీస్తు నిజమైన మానవునిగా రావలసిన అవసరత కలిగింది. ఆయన భూమి మీద వున్నప్పుడు శ్రమానుభవాన్ని పొందాడు. కనుక మనం శ్రమ పొందినప్పుడు ఆయన మనకు సహాయం చేయగలడు.

> *"కాబట్టి ఆ పిల్లలు రక్త మాంసములు గలవారై నందున ఆ ప్రకారమే ... ఆయన కూడా రక్త మాంసములలో పాలినాడాయెను....తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడు వారికిని సహాయము చేయగలవాడై యున్నాడు". - హెబ్రి 2:14, -18.*

4. మనలను దేవునితో సమాధాన పరచాలి గనుక యేసు క్రీస్తు నిజమైన మానవునిగా రావలసి వచ్చింది. (2 కొరింథి 5:18).

5. యేసు క్రీస్తు చివరికి మన ప్రధాన యాజకుడుగా కావలసి వుంది గనుక ఆయన నిజమైన మానవునిగా రావలసి వచ్చింది. (హెబ్రి 10:21).

6.పరలోక న్యాయ స్థానంలో విశ్వాసుల ప్రతినిధిగా వారి పక్షంగా న్యాయవాదిగా వ్యవహరించాలి గనుక యేసు క్రీస్తు నిజమైన మానవునిగా రావలసి వచ్చింది. సాతానుకు విశ్వాసులపై ఎలాంటి ఫిర్యాదు లేకుండునట్లు ఆయన పరలోక వున్నత న్యాయ స్థానంలో రోజులో 24 గంటలు, వారంలోని 7 రోజులు, సం॥లోని 365 రోజులు తండ్రియైన దేవుని ముందు విశ్వాసులకు సాక్షిగా వుండాలి. పౌలు అన్నాడు.

> *"కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు". - రోమా 8:1.*

సిలువ మీద రక్షణార్థం తాను పూర్తిగా మూల్యం చెల్లించానని ఆయన దేవునికి జ్ఞాపకం చేస్తాడు.

"నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై ఈ సంగతులను మీకు రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసు క్రీస్తు అను వుత్తర వాది తండ్రి యెద్ద మనకున్నాడు.

> *"ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు, సర్వ లోకమునకును శాంతికరమై యున్నాడు". - 1 యోహాను 2:1-2.*

7. దేవుడు ఎప్పుడు తన మాటను నెరవేరుస్తాడు అని మనకు జ్ఞాపకం చేయడానికి యేసు క్రీస్తు మానవునిగా రావలిసి వచ్చింది. శాశ్వతంగా రాజ్య పరిపాలన చేయడానికి తన వంశంలో నుండి ఒకరిని పంపిస్తానని దేవుడు దావీదుతో వాగ్దానం చేశాడు. ఆ వాగ్దాన నెరవేర్పే యేసు క్రీస్తు మానవునిగా ఆ వంశంలో నుండి వచ్చాడు.

## యేసు క్రీస్తు దేవునికి మానవునికి మధ్యనున్న అడ్డును తొలిగించాడు.

యేసు క్రీస్తు మొదటిసారిగా సిలువలో పాపంతో సంబంధం గలవాడైనాడు (2 కొరింథి 5:21). సమస్త మానవ జాతి పాపాలను, అనగా అంత వరకు మానవులు చేసిన - ఇక ముందు చేయబోయే పాపాలన్నింటిని తండ్రియైన దేవుడు ఆయన మీద వేసి ఆయనను తీర్పు తీర్చాడు. ఆ సమయంలో యేసు క్రీస్తు ఆధ్యాత్మికంగా

చనిపోయాడు. కనుక ఆయన దేవుని నుండి వేరు చేయబడ్డాడు. ఆయన ఆత్మ మరణం మానవులు దేవునికున్న రుణానికి సమానం. దీనిని "మనమింకను పాపులమై వుండగారే క్రీస్తు మన కొరకు చనిపోయెను" అన్నాడు (రోమా 5:8).

> *దాని ఫలితంగా, తీర్పు ఒక్క అపరాధ మూలమున వచ్చినదై మనుష్యులకందరికిని శిక్షా విధి కలుగుటకు ఎలాగు కారణ మాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యము వలన కృపా దానము మనుష్యులకందరికిని జీవ ప్రదమైన నీతి విధింపబడుటకు కారణ మాయెను". – రోమా 5:18.*

దేవునికి మానవునికి మధ్యనున్న అడ్డు తొలగించబడింది. మళ్ళీ దేవునికి మానవునికి మధ్య సహవాసానికి అవకాశం కల్పించబడింది.

సిలువ చుట్టూ వున్న సంఘటనలను మనం పరిశీలిద్దాం. సిలువలో అద్వితీయ కుమారుని (దైవ–మానవుని) మరణం, అనగా మానవుల పాపాల నిమిత్తం ఆయన ఎక్కడ తీర్పు తీర్చబడ్డాడో ఆ క్షణం కొరకు పర లోకంలోని దేవదూతలు ఎదురు చూశారు. అది జరగకుండా ఆపడానికి సాతాను తన శాయశక్తులా పోరాడిన సమయం కూడా అదే. అయితే నియమిత కాలంలో, తాను దేవుడై వుండి కూడా, యేసు క్రీస్తు తండ్రి ప్రణాళికకు విధేయుడై మానవుని వలన (మత్తయి 27:11–20, మార్కు 15:2–15), దేవుని వలన (2 కొరింథి 5:21) తీర్పు తీర్చబడ్డాడు. మానవుని వలన జరిగిన మొదటి తీర్పు ఆయనకేమీ కాదు (యోహాను 18:19–40), కాని దేవుని నుండి వచ్చిన తీర్పు ఆయనను బాధించింది. అపో॥8:32–33ఎ లో లూకా యెషయా ప్రవచనాన్ని వివరించాడు (యెషయా 53:7–8).

> *"ఆయన గొర్రెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించు వాని యెదుట గొర్రెపిల్ల ఎలాగు మౌనముగా నుండునో అలాగే ఆయన నోరు తెరువకుండెను. ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయ విమర్శ దొరకక పోయెను". – అపో 8:32–33.*

తనపై నేరం మోపిన వారి వలన యేసు క్రీస్తు అనేక విధాలైన క్రూర హింసలు అనుభవించాడు. రోమా కొరడాల వలన ఆయన చర్మం వొలవబడింది. నిర్దయగా ఆయన చంపలపై కొట్టారు (మార్కు 15:19), ఎగతాళి చేశారు (మార్కు 15:31),

ముఖం మీద వుమ్మి వూశారు (మార్కు 15:19).

ఇంత చేసినా ఆయన ఒక్కసారి కూడా ప్రతీకారము చేయలేదు. మరో ప్రక్క మానవ జాతి పాపాల కోసం తండ్రి యైన దేవుడు ఆయనను పాపాత్మునిగా తీర్పు తీర్చగా, ఆయన తీవ్రమైన శారీరక, మానసికమైన వేదనతో “నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి” అని పెద్దగా కేక వేశాడు (మత్తయి 27:46). దేవుడాయన్ను విడిచి పెట్టాడు.

> *“మనమాయన యందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను”. - 2 కొరింథి 5:21.*

మనమంతా ఆదాము పాపాన్ని చలిస్తున్నాము గనుక మానవ జాతి దేవునికి రుణ పడి వుంది.

> *“పాపము వలన వచ్చు జీతము మరణము”. (ఆత్మ మరణము) - రోమా 6:23.*
>
> సిలువలో యేసు ఆత్మ మరణం మానవుని రుణాన్ని తిర్చి వేసింది.
>
> “దేవుడు రాత రూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణము *గాను*, మనకు విరోధముగాను వుండిన పత్రమును మేమీతో సిలువకు “కొట్టాడు”. - కొలస్సీ *2:14.*
>
> ఇక్కడ ఆగి ఈ వచనాల అర్థాన్ని పరిశీలిద్దాం.
>
> *“.... ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను”. - 2 కొరింథి 8:9.*
>
> *“ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, ....మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తనను తానే రిక్తునిగా చేసికొనెను”. - ఫిలిప్పీ 2:6-7.*
>
> మన రక్షణకు సరిగ్గా కావలసినది యిదే.

# రక్షణలో పరిశుద్ధాత్మ దేవుని పాత్ర

చాలా మంది విశ్వాసులకు పరిశుద్ధాత్మ దేవుని శక్తివంతమైన పరిచర్యను గురించి తెలియదు. రక్షణలో తండ్రియైన దేవుని పాత్రకు, కుమారుడైన దేవుని పాత్రకు సమానమైన పాత్ర పరిశుద్ధాత్మ దేవునిది. మొదటిగా ఆయన రక్షణ ప్రణాలికను కొనసాగించేందుకు కుమారుడైన దేవునికి సహాయం చేశాడు. మన ప్రభువైన యేసు క్రీస్తు ఈ భూమ్మీద చేసిన పరిచర్య విజయవంతంగా కొనసాగడానికి, చివరికి అతి తీవ్రమైన శ్రమానుభవంలో కూడా పరిశుద్ధాత్మ దేవుడు ఆయనకు శక్తిని అనుగ్రహించాడు (మత్తయి 3:16, యోహాను 1:33). ఆయన సాతానుచే శోధించబడడానికి అరణ్య ప్రదేశానికి నడిపించినప్పుడు కూడా ఆ శోధనను సహించి, జయించే శక్తి ననుగ్రహించినది పరిశుద్ధాత్మ దేవుడే (మత్తయి 4:1). ప్రభువు సిలువ నెదుర్కొనే శక్తిని, ధైర్యాన్ని అనుగ్రహించినది కూడా పరిశుద్ధాత్మ దేవుడే.

## రక్షణ ప్రణాళికను బయల్పరచేది పరిశుద్ధాత్మ

తండ్రియైన దేవుని రక్షణ ప్రణాళికను మానవ జాతికి బయల్పరచడం పరిశుద్ధాత్మ దేవుని ప్రాథమికమైన పని. ఆయనీ పనిని ఎలా చేశాడో పరిశీలించి చూద్దాం.

**1) ఒక వ్యక్తి సువార్తను అర్థం చేసుకోగలిగేట్టు పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడు.** ఒక వ్యక్తి దేవుని గూర్చిన వాస్తవాల్ని తెలుసుకొన్నప్పుడు ఆయన్ను గూర్చి మరింతగా తెలుసుకొనే నేర్చుకోవాలన్న ఆసక్తి అతనిలో కలిగేట్టు పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడు. యేసు ప్రభువిలా అన్నాడు :

> *"ఆయన (పరిశుద్ధాత్మ) వచ్చి, పాపమును గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును".*
> *– యోహాను 16:8).*

అవిశ్వాసులు (ఆధ్యాత్మికంగా (ఆత్మపరంగా) చనిపోయిన వారు గనుక (3వ అధ్యాయం చూడండి). సువార్తను అర్థం చేసుకొనే సమర్థత వారికి లేదు. అప్పుడు పరిశుద్ధాత్మ వారికి సహాయం చేయడానికి వస్తాడు. ఈ మాటనే పౌలు యిలా

వివరించాడు :

> *"ప్రకృతి సంబంధియైన మనుష్యుడు (అవిశ్వాసి) దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు. అవి అతనికి వెఱ్రితనముగా వున్నవి. అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును. గనుక అతడు వాటిని గ్రహింపజాలడు". - 1 కొరింథి 2:14.*

కాగా, "ఆత్మపరంగా చనిపోయిన వ్యక్తికి" సువార్తను చెప్పినప్పుడు అతడు దానిని అర్థం చేసుకొనేట్టు పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడు.

**2) రక్షణ పొందిన క్షణంలోనే పరిశుద్ధాత్మ "నూతన జన్మ" కలిగేట్టు చేస్తాడు.** "క్రీస్తులోనే విశ్వాసం వలన" ఏ వ్యక్తి అయినా సువార్త సందేశానికి ప్రతిస్పందించినప్పుడు పరిశుద్ధాత్మ అతనిలో నూతన జన్మను కలిగిస్తాడన్నది వాస్తవం (యోహాను 3:7-8). ఈ నూతన జన్మ ఫలితంగా ఆ వ్యక్తి మానవ ఆత్మ జీవాన్ని పొందుతుంది. మనం 3వ అధ్యాయంలో చర్చించినట్టు, అప్పుడా వ్యక్తి దేవునితో సహవాసాన్ని పొందుతాడు.

> *"శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది". - యోహాను 3:6.*

నూతన విశ్వాసి తన నూతన జన్మతో నిత్య శిక్ష నుండి నిత్య జీవితంలోకి మార్చబడతాడు (యోహాను 5:24). అప్పుడు పరిశుద్ధాత్మ ఆ విశ్వాసి ఆత్మలో ఒక దేవాలయాన్ని నిర్మిస్తాడు. అతని ఆత్మలో త్రిత్వం నివసించడానికొక ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తాడు) (1 కొరింథి 3:16, 6:19, యోహాను 17:23).

**3) పరిశుద్ధాత్మ విశ్వాసి రక్షణను నిత్యత్వం పొందేట్టు స్థిరపరుస్తాడు.**

"మీతో కూడా క్రీస్తు నందు నిలిచి యుండునట్లుగా మిమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే.

> *"ఆయన మనకు ముద్ర వేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచ కరువును అనుగ్రహించి యున్నాడు". - 2 కొరింథి 1:21-22.*

**ఇంకా అపోస్తలుడైన పౌలు యిలా వివరించాడు :**

> *"మీరును సత్య వాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తు నందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి". – ఎఫెసి 1:13.*

ఇక మాటలు దేవుడు మీతో యిలా చెప్పినట్టుగా తీసుకోండి ! "నా బిడ్డా, నా కుమారుడైన యేసు క్రీస్తులో విశ్వాసం ద్వారా నీవు పొందిన రక్షన అన్నది స్థిరపడిన అంశం. ఇక ఆ అధ్యాయం శాశ్వతంగా ముగిసి పోయింది. నేను చేసిన దానిని ఎవరూ కాదన లేరు. దేవునిగా నేను చేసినది పరిపూర్ణమైనది". రాజైన సొలొమోను ఈ మాటను యిలా నొక్కి వక్కాణించాడు :

> *"దేవుడు చేసిన పనులన్నియు (మీ రక్షణతో సహా) శాశ్వతములని నేను తెలిసికొంటిని. దాని కేదియు చేర్చబడదు. దాని నుండి ఏదియు తీయబడదు". – ప్రసంగి 3:14.*

ఈ వాక్యాన్ని బట్టి – ఎవరైనా రక్షణ పోతుంది అని గాని ఎవరైనా అంటే అది దైవ దూషణ అవుతుంది.

**4) విశ్వాసిని పరిశుద్ధాత్మ "క్రీస్తులో ఐక్యత" ను కలిగిస్తాడు.** దీనినే "పరిశుద్ధాత్మలో బాప్తిస్మం" అని అంటారు. ఈ బాప్తిస్మం రక్షణ పొందిన క్షణంలోనే పునరుజ్జీవనంలో భాగంగా జరుగుతుంది. దీనిని గూర్చి తర్వాత చర్చించుకొందాం. ఈ బాప్తిస్మాన్ని పొందడానికి నూతన విశ్వాసి చేయాల్సిందేమీ లేదు. ఈ బాప్తిస్మం నీటి బాప్తిస్మం ఒక్కటి కాదని గుర్తుంచుకోండి. "నీటి బాప్తిస్మానికి", "పరిశుద్ధాత్మ బాప్తిస్మానికి" మధ్య యేసు భేదాన్ని కలిగించాడు.

> *"యోహాను నీళ్ళతో బాప్తిస్మమిచ్చెను గాని కొద్ది దినముల లోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందినారని చెప్పెను". – అపో 1:5.*

**పౌలు యిలా ప్రకటించాడు :**

> *"....... మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మ యందే బాప్తిస్మము పొందితిమి". – కొరింథి 12:13.*

ఈ వచనాన్ని తరచుగా తప్పుగా వివరించారు. కానీ వాస్తవానికి, నూతన విశ్వాసి క్రీస్తు ఐక్యతలో ప్రవేశించాడని దీని అర్థం.

"క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు".

*"ఇందులో యుందుడని, గ్రీసు దేశస్థుడని లేదు. దాసుడని స్వతంత్రుడని లేదు. పురుషుడని గ్రీ అని లేదు. యేసు క్రీస్తు నందు మీరందరును ఏకముగా వున్నారు". – గలతీ 3:27-28.*

**5) పరిశుద్ధాత్మ ప్రతి విశ్వాసికి కనీసం ఒక ఆత్మ వరాన్ని అనుగ్రహిస్తాడు.**

(1Corinthians 12:1-11). Since this gift is given in accordance with His sovereign will, no one has the right to boast about his or her spiritual gift(s).

## God the Holy Spirit Seals The Believer

*"మీరును సత్య వాక్యమును, అనగా మీ రక్షన సువార్తను విని, క్రీస్తునందు విశ్వాస ముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింప బడితిరి". – ఎఫెసి 1:13.*

"పిస్టెయో–Pisteno" అన్న గ్రీకు పదాన్ని "నమ్మోను (విశ్వసించెను)" అని సరిగ్గానే అనువదించారు. దానిని సరైన క్రాయా కాలాన్ని తెలియజేసే దానిగా వుపయోగించారు. కనుక దానిని ఒక వ్యక్తిపై నమ్మకం "వుంచుట", లేక "నమ్మకమును స్థిర పరచుట" అన్న అర్థాల్లో అనువదించారు. ఇక్కడ నమ్మకం మన ప్రభువైన యేసు క్రీస్తులో అని అర్థం. అది కార్యాన్ని పూర్తి చేసిన క్రియా పదాన్ని కూడా తెలియజేస్తుంది. కనుక, ఒక వ్యక్తి తన పూర్తి నమ్మకాన్ని క్రీస్తు యేసులో వుంచినప్పుడు అతన్ని పరిశుద్ధాత్మలో స్థిర పరచబడతాడన్న అర్థంలో కూడా అనువదించ వచ్చును.

"స్ప్రాజిజో–Sphragizo" అన్న గ్రీకు పదాన్ని "ముద్రించబడెను", లేక స్థిర పరచబడెను అని అనువాదం చేశారు.

దాని అర్థం – "భద్రత కొరకు, లేక భద్రంగా దాచి పెట్టుటకు ఒక ముద్రికతో (సీలు) ముద్రవేసి భద్రపరచెను" అని ఈ వచనాన్ని అసలు భాషలో పూర్తిగా అర్థం

చేసుకోవడం ఎంత అవసరమో దీనిలో తెలుస్తోంది. దానిలో ఈ వచనాన్ని ఏ సందర్భంలో రాశారో కూడా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ అధ్యాయం చదువుతున్న కొద్ది పరిశుద్ధాత్మ ముద్ర వేసే పరిచర్య భావాన్ని గూర్చి మన అవగాహన కొరకు దేవుడీ సందర్భాన్ని వాడుకొన్నాడో అర్థం చేసుకోగలం.

క్రీ.పూ. 4 వేల సం॥లలో ముద్ర వేసి భద్రపరచిన వాటిని పురావస్తు శాస్త్రజ్ఞుల మేసపొటేమియా నుండి రోమను కాలం వరకు భద్రపరచిన వేల కొలది వస్తువులను తవ్వకాలలో కనుగొన్నారు. ఈ ముద్రలు వివిధ గట్టి పదార్థాలతో విభిన్న రూపాలలో చేయబడిన ముద్రలను వారి తవ్వకాలలో కనుగొన్నారు. ఈ ముద్రల వలన వివిధమైన వుపయోగాలు చాలా వున్నాయి.

- అధికార పూర్వకమైన, ప్రామాణికమైన పత్రికలు, రాజాజ్ఞలు అని తెలియ జేయడానికే ముద్రలను వుపయోగిస్తారు (1 రాజులు 21:8, ఎస్తేరు 3:12, 8:8-10).
- ఒక వ్యవహార నిర్వహణను, లేక ఒక నిబంధనను ఒక క్రమ పద్ధతి ప్రకారం చేశారని, తెలియజేయడానికి ఒక గుర్తు గల ముద్రను వుపయోగిస్తారు. ఉదా॥ పాత నిబంధన కాలంలో యిర్మీయా ఒక భూమిని కొన్నందుకు ఆయన సాక్షుల సాక్ష్యాన్ని ముద్ర వేశారు (యిర్మీయా 32:11-14).
- కొన్ని పుస్తకాలను భద్ర పరచడానికి, కొన్ని యితర పత్రాలను కాపాడ్డానికి, వాటిలోని అంశాలను మార్చకుండా వుండడానికి వాటిని ముద్ర వేస్తారు (యిర్మీయా 32:14, ప్రక 5:2, 5, 9, 6:1, 3).

"దానిలో మరో దానిని కలిపి మార్చకుండునట్లు" అన్న వాక్యం నాకెంతో యిష్టం. తమ రక్షణ అలా మార్పు చేయడానికి వీలు లేకుండా ముద్ర వేయబడినదని విశ్వాసులు తెలుసుకోవాలి. సర్వ శక్తి గల క్రీస్తు యేసు చేతి నుండి ఒక విశ్వాసిని ఎవరూ తీసివేయలేరు.

> *"...ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు" అని అన్నాడు ప్రభువు. -యోహాను 110:28.*

దేవుని ప్రేమ నుండి విశ్వాసిని ఏదీ, ఎన్నటికీ వేరు చేయ లేదు (రోమా

8:38-39). కనుక పరిశుద్ధాత్మ దేవుని ముద్ర వేసే పరిచర్య దేవుడు కాపాడే ముద్ర అవుతుంది.

ఒకరికిచ్చిన అధికారాన్ని, శక్తిని నిరూపించేందుకు ముద్రను వుపయోగిస్తారు (ఆది 41:42).

ఒక ప్రత్యేకించబడిన ప్రాంతంలోనికి అనధికారంతో కొందరు ప్రవేశించ కూడదన్న విషయాన్ని తెలియజేయడానికి ముద్రలను వుపయోగిస్తారు (దానియేలు 6:17, మత్తయి 27:66) ఉదా।। "దేనిని దాటకూడదు" అని తెలియజేయడానికి కొన్నిచోట్ల పసుపు టేపు మీద రాసి వుంచుతున్నారు.

*ఒక వస్తువుకు యజమానత్వాల్ని తెలియజేయడానికి అధికార పూర్వకమైన ముద్రలను వుపయోగిస్తారు (ప్రకటన 7:2-4).*

ముద్రలనుపయోగించిన ఒక విషయాన్ని దానియేలు గ్రంథం 6వ అధ్యాయంలో చూస్తాం. ఆ కథ-యువ విశ్వాసియైన దానియేలు పరాయి దేశంలో సాధించిన అసాధారణ విషయాలను తెలియజేస్తుంది. దానియేలు విజయాన్ని సహించలేని తోడి పని వారు ఆయన్ను నాశనం చేయాలని ఎలాగైనా ఆయన్ను వదిలించుకోవాలని ఒక దుర్మార్గపు కుట్ర చేశారు.

"రాజ్యపు ప్రధానులు, సేనాధిపతులు, అధిపతులు, మంత్రులు, సంస్థానాధిపతులు అందరును కూడి, రాజొక ఖండితమైన చట్టము స్థిరపరచి దానిని శాసనముగా చాటింపజేయునట్లు యోచన చేసిరి. ఎట్లనగా ముప్పది దినముల వరకు నీ యొద్ద తప్ప మరి ఏ దేవుని యొద్దనైనను, మానవుని యొద్దనైనను ఎవడును, ఏ మనవియు చేయకూడదు. ఎవడైనను చేసిన యెడల వాడు సింహముల గుహలో పడద్రోయబడును. రాజా, ఈ ప్రకారముగా రాజు శాసనము ఒకటి పుట్టించి, "మాదీయుల యొక్కయు, పారసీకుల యొక్కయు పద్ధతి ననుసరించి స్థిరమగు శాసనముగా వుండునట్లు దాని మీద సంతకము చేయుమని మనవి చేసిరి.

*"కాగా రాజగు దర్యావేషు శాసనము రాయించి సంతకము చేసెను".*

*- దానియేలు 6:7-9.*

వేషధారులను గూర్చిన విషయం! ప్రతి ఒక్కరూ రాజునే ఆరాధించాలని ప్రోత్సహించడమే మా వుద్దేశం అని రాజుతో చెప్పారు. కానీ దానియేలుకు హాని కలిగించాలన్నది వారి అసలు వుద్దేశం. అయినా దానియేలు నిజమైన దేవునికి ప్రార్థన చేయడానికి, ఆయన్ను ఆరాధించడానికి ఆ నూతన శాసనం అతన్నే విధంగానూ ఆటంక పరచ లేక పోయింది (దానియేలు 6:10). అయితే దానియేలు ఈ నూతన శాసనాన్ని వుల్లంఘించి దేవుని ప్రార్థిస్తుండగా పట్టుకొని, అతన్ని తీర్పు తీర్చుడానికి రాజైన దర్యావేషు దగ్గరకు తీసుకొని వచ్చారు. రాజైన దర్యావేషు దానియేలంటే ప్రేమాభిమానాలు గలవాడు. దానియేలును ఈ శిక్ష నుండి తప్పించాలని ప్రయత్నించాడు. అని అది వీలు కాలేదు. ఈ నూతన శాసనం దానియేలును నాశనం చేయడానికి పన్నిన కుట్ర అని తెలిసినా రాజు దానియేలును రక్షించ లేక పోయాడు. ఒకసారి రాజు చేసిన శాసనం మార్పు చేయలేనిది. కనుక ఆయన నిస్సహాయుడైనాడని 11-15 వచనాల్లో చదువుతాం (8,15 వచనాలు). దాన్ని బట్టి దానియేలును సింహాల బోనులో వేయాలన్న శాసనాన్ని రాజు బలవంతంగా అమలు చేయాల్సి వచ్చింది (16వ). సింహాల బోనును ద్వారాన్ని మూయడానికి ఒక రాయిని అడ్డుగా పెట్టారు (17వ).

> *"..... మరియు దానియేలును గూర్చి రాజు యొక్క తీర్మానము మారునేమో యని, రాజు ముద్రను, అతని అధికారుల ముద్రను వేసి దానిని ముద్రించిరి". - దానియేలు 16:17.*

చివరికి దేవుడు దానియేలును సింహాల నుండి విడిపిపంచాడని ఈ కథ తెలిసిన వారికి తెలుసు.

ఈ ముద్రలను గూర్చిన సమాచారాన్ని నేటి జీవితాలకు అన్వయించి చూద్దాం. ఉదా॥ స్తెఫని జాన్సన్ ఒక స్థలానికి చట్టపరమైన హక్కు గలవాడు.

ఆ స్థలాన్ని గ్లోరియా స్మిత్ అనే ఆమె కొనాలనుకొంది. దాన్ని 15,000.00 డాలర్లుకు అమ్మడానికి స్తెఫనీ అంగీకరించాడు. అందుకు గ్లోరియా అంగీకరించి చట్టపరంగా పత్రాన్ని (దస్తావేజును) సిద్ధం చేసింది.

"వెస్టీమర్‌లోని, వోస్ రోడ్, హౌస్టన్, టెక్సాస్‌లో ఈశాన్యంగా వున్న స్థలానికి యజమానినైన స్తెఫనీ జాన్సన్, అను నేను నా యాజమాన్య హక్కును గ్లోరియా స్మిత్

నుండి 15,000.00 డాలర్లు తీసుకొని ఈ రోజు, ఆదివారం జూన్ 22, 1998న ఆ హక్కును ఆ పేరును బదిలీ చేయుచున్నాను".

సంతకం : స్తెఫనీ జాన్‌సన్. తేది జూన్ 22, 1998. అమ్మిన అంతకు ముందు యజమాని పేరు.

సంతకం : గ్లోరియా స్మిత్. తేది జూన్ 22, 1998. ఆ స్థలాన్ని కొన్నవారి పేరు గ్లోరియా స్మిత్.

సాక్షులు : 1) కేటి డేవిస్, తేది, జూన్ 22, 1998 – కేటి డేవిస్

2) పామ్ రిచర్డ్స్, తేది, జూన్ 22, 1998 – పామ్ రిచర్డ్స్.

3) జూలీ బేకర్ – తేది, జూన్ 22, 1998, జూలీ బేకర్.

ఇప్పుడే దస్తావేజు అధికార పూర్వకమైంది. ఇంతకు ముందు స్తెఫనీ జాన్‌సన్ కు చెందిన ఈ స్థలం యిప్పుడు పూర్తిగా గ్లోరియా స్మిత్‌కు చెందినది. ఈ రోజు నుండి ఆ స్థలంతో గ్లోరియా ఏం చేసినా దానికి స్తెఫనీ కెలాంటి సంబంధం లేదు. స్తెఫనీ అమ్మి వేసింది గనుక మళ్ళీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ స్థలాన్ని పొందే హక్కు లేదు. చట్టపరమైన ఆ దస్తావేజు స్తెఫనీ, గ్లోరియాల సంతకాలతో ముద్ర వేయబడింది. కనుక ఆ విషయం ముగిసి పోయింది.

తాను క్రీస్తును నమ్మినప్పుడు తనకు, దేవునికి మధ్య జరిగిన ఒప్పందమే చివరిదని విశ్వాసికి నమ్మకంగా ఎలా తెలుస్తుందన్నది అసలైన ప్రశ్న. దానికి జవాబు తెలిస్తే ఏకైక చోటు లేఖనమే!.

> *"దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్లుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై వున్నవి". –2 కొరింథి 1:20.*

దేవుడు తన వాగ్దానాన్ని ఎన్నటికీ తప్పుడు అని ఈ వచనం అర్థం. అపోస్తలుడైన పౌలు యింకా యిలా వివరించాడు :

> *"ఆయన (దేవుడు) మనకు ముద్ర వేసి, మన హృదయములలో మనకు ఆత్మ (పరిశుద్ధాత్మ) అను పంచ కరువును అనుగ్రహించి యున్నాడు". – 2 కొరింథి 1:22.*

"మీరును సత్య వాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తు నందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మ (పరిశుద్ధాత్మ) చేత ముద్రింపబడితిరి.

> *"దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచ కరువుగా వున్నాడు". –ఎఫెసి 1:13–14.*

**ఇది పరలోక ఒప్పందం :**

"దేవుడనైన నేను, నా అద్వితీయ కుమారుని పవిత్రమైన రక్తం ద్వారా (సిలువలో ఆయన ఆత్మ మరణం ద్వారా) మిమ్ములను కొని యున్నాను (యోసు క్రీస్తులో నమ్మక ముంచిన వారిని) (1 పేతురు 1:19). నా ముద్రను భద్రపరచే పరిశుద్ధాత్మ ద్వారా మిమ్ములను స్థిరపరచి యున్నాను (మీకు మార్పు లేకుండా ముద్ర వేసి యున్నాను).

సంతకం : హెన్రీ బోవర్స్, తేది జనవరి 1, 1984. క్రీస్తులో విశ్వాసి పేరు–హెన్రీ బోవర్స్.

సంతకం : అదృశ్య సంతకం, తేది, జనవరి 1, 1984. పేరు : సర్వ శక్తిమంతుడైన దేవుడు.

సాక్షి సంతకాలు : అదృశ్య సంతకం, తేది, జనవరి 1, 1984. దేవుని అద్వితీయ కుమారుగా యేసు క్రీస్తు.

సాక్షి సంతకాలు : అదృశ్య సంతకం, తేది, జనవరి 1, 1984. పరిశుద్ధాత్మ.

సాక్షి సంతకాలు :అదృశ్య సంతకం, తేది, జనవరి 1, 1984. ఎన్నుకొనబడిన దేవదూతలు.

సాక్షి సంతకాలు :_____ఖాళీ_____తేది, జనవరి 1, 1984. సంతకం చేయడానికి తిరస్కరించిన పడిపోయిన దేవదూతలు.

దేవుడొక వేళ ఈ ఒప్పందాన్ని మీరి ఆయనిచ్చిన జీవితమనే వరాన్ని తీసి వేస్తే, అది తిరిగి మార్చలేని విధంగా ముద్రవేసి భద్రపరచిన శాసనాన్ని మీరడమే అవుతుంది. అది ఆయన నీతి న్యాయాన్నే మీరినట్లవుతుంది. దేవుడలా చేస్తాడు అని ఆలోచించడం ఆయన తన పరిపూర్ణ న్యాయాన్ని మార్పు చేస్తాడని చెప్పినట్లు

అవుతుంది. ఆ ఆలోచన అహం కారంతో చేసేది. అది దైవ దూషణే ! ఈ నిత్య జీవమనే వరం తిరిగి మార్చలేనిదని తెలిసి దేవునిలో మానవునితో సంబంధం లేకుండా జీవించడానికి అధికార అనుమతి గాని, అనుమతి గాని లేదు. దేవునికి విధేయులు కాలేకపోయిన విశ్వాసులకు పరలోకంలోని అత్యున్నత న్యాయ స్థానం నుండి దైవిక క్రమ శిక్షణా తాకీదు వస్తుంది (హెబ్రీ 12:5-11).

విశ్వాసి రక్షణ లోను, జీవితంలోను పరిశుద్ధాత్మ దేవుని పాత్ర, స్థిర పరచే ఆయన పాత్రను గూర్చి మనం చర్చిస్తూ వున్నాం. పరిశుద్ధాత్మ స్థిరపరిచే (ముద్రవేసే) పరిచర్యను గూర్చిన అపార్థం ప్రభువైన యేసు క్రీస్తులో నిత్య భద్రతను గూర్చిన కరవరం కలిగించింది, కాగా, లేఖనాల్లోని కొన్ని ఆధారాల నుపయోగించి ఈ అంశాన్ని వివరంగా పరిశీలిద్దాం :

**1. కాపుదల కోసం విశ్వాసులు ముద్ర వేయబడ్డారు - స్పష్టం చేయబడ్డారు.**

"ఆ పొగలో నుండి మిడతలు భూమి మీదికి వచ్చెను. భూమిలో వుండు తేళ్ళకు బలమున్నట్లు వాటికి బలము యియ్యబడెను.

> *"మరియు నొసళ్ళ యందు దేవుని ముద్ర లేని మనుష్యులకే తప్ప భూమిపై నున్న గడ్డికైనను, ఏ మొక్కల కైనను మరి ఏ వృక్షమున కైనను హాని కలుగజేయ కూడదని వాటికి ఆజ్ఞని యియ్యబడెను".*
> *- ప్రకటన 9:3-4.*

విశ్వాసుల శ్రమల కాలంలో వారి కాపుదల కొరకు దేవుడు వేసిన ముద్ర వారి నొసలుపై వుంటుంది.

**2. విమోచనా దినం వరకు విశ్వాసులు ముద్ర వేయబడి వుంటారు.**

> *"దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడి యున్నారు".*
> *- ఎఫెసి 4:30.*

విశ్వాసులు క్రీస్తును విశ్వసించిన క్షణంలోనే వారివి (పాపమనే దాస్య సంత నుండి కొని) విమోచించాడు. విమోచనా దినం వరకు, వారు నశించని శరీరాలతో, వారి పునరుత్థాన శరీరాలతో పర లోకంలోని క్రీస్తు ముందు హాజరు పరచబడేంత వరకు విశ్వాసులు ముద్రించబడి వుంటారని ఎఫెసి 4:30 హామీ నిస్తోంది.

**3. అంత్య కాలం వరకు విమోచనా పత్రం ముద్ర వేయబడి వుంటుంది :**

"బుద్ధిమంతులైతే (విశ్వాసులు) ఆకాశ మండలములోని జ్యోతులను పోలిన వారై ప్రకాశించెదరు. నీతి మార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రముల వలె నిరంతరమును ప్రకాశించెదరు.

> *"దాని యేలూ, నీ ఈ మాటలను మరుగు చేసి అంత్య కాలము వరకు ఈ గ్రంథమును ముద్రింపుము. చాలా మంది నలు దిశల సంచరించినందున తెలివి అధికమగును". – దానియేలు 12:3-4.*

దేవుడు దానియేలుకు ప్రత్యక్ష పరచినది అంత్యకాలము వరకు ముద్ర వేసి వుంచబడును.

**4. సాతాను శిక్ష ముద్ర వేయబడి వున్నది.**

> *"మరియు పెద్ద సంకెళ్ళను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపు చెవి గల యొక దేవదూత పర లోకము నుండి దిగి వచ్చుట చూచితిని. "అతడు ఆది సర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘట సర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి, "ఆ వెయ్యి సంవత్సరములు గడచు వరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్ర వేసెను". – ప్రకటన 20:1-3.*

సాతాను వెయ్యి సంవత్సరములు మూసి వేయబడి వుంటాడని ముద్ర హామీ నిస్తోంది.

**5. దానియేలు చెప్పిన శిక్ష ముద్ర చేయబడి వుంది.**

> *"అంతట రాజు ఆజ్ఞ యియ్యగా బంట్రోతులు దానియేలును పట్టుకొని పోయి సింహముల గుహలో పడద్రోసిరి ...". "వారు ఒక రాయి తీసికొని వచ్చి ఆ గుహ ద్వారమున వేసి దారి మూసిరి. మరియు దానియేలును గూర్చి రాజు యొక్క తీర్మానము మారునేమోయని రాజు ముద్రను వేసి....దానిని ముద్రించిరి". – దానియేలు 6:16-17.*